అత్తలకు పింఛన్.. కోడళ్లకు సౌభాగ్యలక్ష్మి


జనగామ:12వ వార్డులో మాట్లాడుతున్న రాజేశ్వర్‌రెడ్డి


జనగామ: వీవర్స్ కాలనీలో నేత కార్మికులతో పల్లా

● పేదల ముఖంలో చిరునవ్వే లక్ష్యం
● బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి 'పల్లా'

జనగామ: రాష్ట్రానికి పెద్ద కొడుకులా పని చేస్తున్న సీఎం కేసీఆర్ అత్తలకు ఆసరా పింఛన్ పెంపు చేస్తే.. మూడో సారి అధికారంలోకి వచ్చిన వెంటనే కోడళ్లకు సౌభాగ్యలక్ష్మి పేరిట నెలనెల సాయం అందించనున్నారని జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 4,11,12, 2 6, 27, 23, 23, 18 వార్డుల్లో ఆయన ఇంటింట ప్రచారం చేపట్టారు. వార్డుల్లో పార్టీ శ్రేణులు పల్లాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కౌన్సిలర్లు పాకర మ, గుర్రం భూలక్ష్మీ నాగరాజు, నీల యాదగిరితో కలిసి ముఖ్య కూడళ్లలో ఆయన మాట్లాడారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే బీఆర్‌ఎస్ లక్ష్యమని, ఉద్యమ నేత కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంట్లో వృద్ధులకు ఆసరా పింఛన్లతో భరోసా కల్పించారని తెలిపారు. జనగామ పట్టణంలోని 30 వార్డుల అభివృద్ధికి ఒక్కో వార్డుకు రూ.కోటి నిధులు ఇస్తామన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తన స్థిర నివాసం ఇక్కడే అన్నారు. తాను మాత్రం ఆదివారం ఎమ్మెల్యే కానన్నారు.

20వ వార్డులో జెడ్పీ చైర్మన్ ప్రచారం

20వ వార్డులో అభ్యర్థి పల్లా సతీమణి నీలిమ ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అంతకు ముందు బాణాపురం అయ్యప్పస్వామి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం జనగామకు వచ్చిన పల్లాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రచారంలో కౌన్సిలరు జూకంటి లక్ష్మీశ్రీశైలం, దామెర రాజు, జాయ శ్రీశైలం, జిట్ట శ్రీశైలం, నాగులపల్లి శ్రీశైలం, చిన్నం నర్సింహులు ఉన్నారు. పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ మంత్రి సుమలతశ్రీశైలం కలిసి పల్లా గెలుపునకు జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి గడపగడపకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్, శ్రీధర్ రెడ్డి, శంకర్, కృష్ణ ప్రసాద్, శేఖర్, వంశీ, రాజు, శేషారెడ్డి ఉన్నారు. కాగా, 1వ వార్డులో మాజీ కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ సేవెల్లి సంపత్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం చేశారు. వార్డు అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లపల్లి సురేష్ బాబు, మోతె ఐలయ్య, వార్డు ఇన్‌చార్జ్ రాకేష్‌రెడ్డి, సేవెల్లి మధు, కన్నారపు ఉపేందర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఆర్ రాజ్‌కుమార్ ఉన్నారు.


జనగామ: 20వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ


చేర్యాల: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో పల్లా తనయుడు అనురాగ్‌రెడ్డి

పల్లాకు మద్దతు

జనగామ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి విద్యార్థి లోకం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కాకతీయ యూనివర్సిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రతినిధులు కోరారు. జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పాలమాకుల కొమురయ్య, ఇట్టబోయిన తిరుపతి యాదవ్, ఇండపాక విజయ్ కన్న, గుగులోత్ రాజునాయక్ పాల్గొన్నారు.

రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ వేములవాడకు పాదయాత్ర

సిరిసిల్ల, సిద్దిపేట తరహా అభివృద్ధి చేసేందుకు జనగామకు కేసీఆర్ పంపించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని పట్టణంలోని గిర్నిగడ్డకు చెందిన ధరణిసాయి, రంజిత్, శేఖర్ శనివారం పాదయాత్ర చేపట్టారు. 10వ వార్డులోని హనుమాన్‌టెంపుల్‌లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న సన్నిధికి పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. తాళ్ల సురేష్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

పల్లాను గెలిపించండి

చేర్యాల(సిద్దిపేట): జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణ పరిధిలోని 12వ వార్డులో కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్‌తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే పట్టణ కేంద్రంలో క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్సు డైవర్లు, క్లీనర్ల యూనియన్ ప్రెసిడెంట్ ప్రేంకుమార్, శంకర్‌తో సుమారు 40 మంది పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనయుడు అనురాగ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

భారీ మెజార్టీతో పల్లాను గెలిపించాలి..

బచ్చన్నపేట: పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని బచ్చన్నపేట సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పలు వార్డుల్లో ఆయన ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు గుర్రపు బాల్‌రాజు, ఉపేందర్ రెడ్డి, షబ్బీర్, వెంకట్‌రెడ్డి, జావీద్, నరేందర్, సిద్దిరాంరెడ్డి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

జనగామ రూరల్: నియోజవర్గ అభివృద్ధి కృషి చేసే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని పల్లా కుమారుడు అనురాగ్ రెడ్డి కోరారు. తండ్రి గెలుపునకు మండలంలోని పెంబర్తి, ఎల్లంల, పెద్దరాంచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే ముదిరాజ్‌ల అభ్యున్నతి


ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న కడియం


ఉప్పుగల్లు ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

● బీఆర్‌ఎస్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే ముదిరాజ్‌ల సంక్షేమం, అభ్యున్నతి జరిగిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం డివిజన్‌కేంద్రంలో కడియం శ్రీహరి పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు విస్తృత ప్రచారం చేపట్టారు. ముందుగా స్థానిక ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ సమీపాన ఉన్న పెద్దమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ముదిరాజ్‌లు, మత్స్యకారులు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని తీర్మానాలు చేయడం సంతోషకరమన్నారు. నన్ను ఆశీర్వదించాలని, విజ్ఞులైన ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ఘన్‌పూర్‌ను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తా..

డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్‌ను బ్రహ్మాండంగా అభివద్ధి చేస్తానని, మున్సిపాలిటీ చేయడంతో పాటు అన్ని రంగాల్లో సమగ్రంగా అభివద్ధి చేస్తానని కడియం శ్రీహరి అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో కడియం శ్రీహరి గడపగడపకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సీహెచ్.నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, చేపూరి వినోద్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, సర్పంచ్ తాటికొండ సురేష్, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, మత్స్యసొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరిని విమర్శించే హక్కు ఇందిరకు లేదు

అపారమైన రాజకీయ అనుభవం కలిగిన మచ్చలేని నాయకుడు కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరకు ఏమాత్రం లేదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ అన్నారు. డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు మాచర్ల గణేష్, సింగపురం జగన్, జీడి రమేష్, సీరటి ప్రభాకర్, మారెపల్లి ప్రసాద్, మాతంగి అశోక్, ఆరెల్లి అశోక్, సమ్మయ్య, గాదె రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


శ్రీహరిని సన్మానిస్తున్న మున్నూరుకాపు కులస్తులు


ఘన్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న శ్రీహరి

మున్నూరుకాపుల సమస్యల్ని పరిష్కరిస్తా..

నియోజవకర్గంలోని మున్నూరుకాపు కులస్తుల సమస్యల్ని పరిష్కరించేలా ప్రత్యేక చొరవతో పనిచేస్తానని కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలో నిర్వహించిన మున్నూరుకాపు కులస్తుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోగుల సారంగపాణి, కొంతం శ్రీనివాస్, పోగుల సారంగపాణి, పొన్నం రంజిత్, తోట సత్యం, సునీత, సరిత పాల్గొన్నారు.

కడియం కమార్తెల ప్రచారం..

కడియం శ్రీహరి గెలుపునకు ఆయన ముగ్గురు కుమార్తెలు డాక్టర్ కావ్య, దివ్య, రమ్య ఘన్‌పూర్‌లో గడపగడపకు విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధే ఎజెండా

జఫర్‌గఢ్: నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన ఎజెండా అని కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగల్లు, కూనూర్, జఫర్‌గఢ్‌ల్లో శ్రీహరి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బతకమ్మలు, కోలాటాలు, డప్పుచప్పుళ్లతో కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరి గెలుపునకు బైక్ ర్యాలీ

ధర్మసాగర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపునకు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఎన్ఆర్ఐ కార్యదర్శి చాడ సృజన్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఎంపీటీసీలు రొండి రాజు, జాలిగపు వనమాల, బొడ్డు శోభ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన

చిల్పూరు: ఈనెల 30న ఓటు ఎలా, ఎవరికి వేయాలో ఓటర్లకు నమూనా ఈవీఎంలతో చిల్పూరు ఆలయన చైర్మన్, క్లస్టర్-4 ఇన్‌చార్జ్ పొట్లపల్లి శ్రీధర్ రావు అవగాహన కల్పించారు. మండలంలోని పల్లగుట్టలో గడపగడపకు నమూనా ఈవీఎంలను ఓటర్లకు చూపిస్తూ కడియం శ్రీహరికి ఓటు ఎలా వేయాలో ప్రచారం నిర్వహించారు. నాయకులు బత్తిని శ్రీను, చిర్ర నాగరాజు, సంపత్‌రాజు, శ్యాం సుందర్‌రెడ్డి, రత్నకర్‌రెడ్డి ఉన్నారు.

యాదవ సంఘం ఆత్మీయ సమావేశాలు

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి, గబ్బెట బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు శనివారం యాదవ సంఘం ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బొంగు ఐలయ్య, కావటి రాజయ్య, రేసు కుమార్, కొండబోయిన అశోక్, సురేష్; రాజు, వెంకటచలం, కత్తుల రాజు పాల్గొన్నారు. అదే విధంగా జాఫర్‌గూడెంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో నమూనా ఈవీఎంతో కడియం కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ శాగ సునితరాజు పాల్గొన్నారు.

ఎక్కడ చూసినా సమస్యలే..


చేర్యాలలో మాట్లాడుతున్న ఆరుట్ల దశమంతరెడ్డి


జనగామ: జనగామలో ప్రచారం నిర్వహిస్తున్న దశమంతరెడ్డి సతీమని అనిత

● ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా
● బీజేపీ జనగామ అభ్యర్థి దశమంతరెడ్డి

చేర్యాల(సిద్దిపేట): జనగామ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని, ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని పెద్దమ్మగడ్డ, సవాటి, అంగడి బజార్, గాంధీ చౌరస్తాలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఇంతమంది ఎమ్మెల్యేలు మారినా జనగామ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతుంటే పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని పేర్కొన్నారు. పేద ప్రజల జీవనోపాధికి పరిశ్రమలు తేవడంలో గత ఎమ్మెల్యేలు విఫలమయ్యారని మండిపడ్డారు. నిత్యావసర ధరలు, బస్‌చార్జీలు విపరీతంగా పెంచి సామాన్యులకు తలకు మించిన భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలనను కోరుకునే వారందరూ బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలపర్చాలి

జనగామ: దేశ సమగ్రాభివృద్ధి కోసం అనునిత్యం పని చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపర్చడంతో పాటు తెలంగాణ అభివృద్ధి సాధనకు బీజేపీని ఆశీర్వదించాలని ఆ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. పట్టణంలోని 5, 7, 8, 9, 10, 12 వార్డుల్లో దశమంతరెడ్డితో పాటు ఆయన సతీమణి అనిత కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిలో కేంద్రం వాటానే మెజార్టీ అన్నారు. ప్రజాసంక్షేమ పాలన జరగాలంటే అన్ని వర్గాల ప్రజలు బీజేపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వారనాసి పవన్ శర్మ, నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న పాలక పార్టీలు

దేవరుప్పుల: పాలకుర్తి నియోజక ప్రజలను పాలక పార్టీలు మోసం చేస్తున్నాయని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి జెరిపోతుల ఉపేందర్ విమర్శించారు. శనివారం మండలంలోని కోలుకొండలో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పాలకుర్తి కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు నెలకొల్పలేని దౌర్భాగ్య స్థితిలో పాలకులు ఉన్నారన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిర్లక్ష్యంతో వ్యవహరించడం తగదన్నారు. కార్యక్రమంలో గోలా గంగారావు,,శ్రావణ్ కుమార్, సోమయ్య, యాకన్న, ప్రణయ్, మంజుల, శోభతోపాటు తదితరులు పాల్గొన్నారు.


కోలుకొండలో ప్రచారం చేస్తున్న ఉపేందర్

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలి


నర్మెట: అమ్మాపురంలో కొమ్మూరికి స్వాగతం పలుకుతున్న మహిళలు


తరిగొప్పుల: కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

● అభివృద్ధి కావాలా.. కబ్జాకోరులు కావాలా
● కాంగ్రెస్ జనగామ అభ్యర్థి 'కొమ్మూరి'

నర్మెట: మూడెకరాల భూమి, దళితబంధు, రుణమాఫీ, డబుల్ బెడ్రూం ఇళ్లు, పంటనష్టం, ఇంటికో ఉద్యోగం, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని గద్దెనెక్కి మాటతప్పిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతోపాటు కన్నెబోయినగూడెం, వెల్దండ, అమ్మాపురం, ఆగాపేట, రత్నతండా, ఇసుకబాయి తండా, ఇప్పలగడ్డ, గుంటూర్‌పల్లి, మల్కపేట, హన్మతాపూర్‌లలో పార్టీ శ్రేణులతో కలసి శనివారం ప్రచారం నిర్వహించిన ఆయన బీఆర్‌ఎస్ పాలనపై ధ్వజమెత్తారు. కోళ్లను తినేవాడుపోయి.. గొర్లను తినేవాడొస్తున్నాడు. అభివృద్ధి కావాలా.. కబ్జాలు చేసేవాడు కావాలా, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేసి తనను గెలిపించాలని అన్నారు. జనగామ అభివృద్ధిని తుంగలో తొక్కి భూకబ్జాలకు పాల్పడిన ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి పెద్ద కబ్జాకోర్.. ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వొద్దంటూ జనగామ చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపిన విషయం తెలిసిందే కదా, ఎనమిదేళ్లుగా ఎమ్మెల్సీగా ఉన్న పల్లా జనగామకు ఏం అభివృద్ధి చేశాడు.. అలాంటి వ్యక్తికి ఓటు వేస్తారా అంటూ ఓటర్లను ప్రశ్నించారు. గతంలో జెడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా మచ్చలేని సేవలందించి అభివృద్ధి చేసిన తనను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కార్యదర్శులు గంగం నర్సింహారెడ్డి, భూక్య జయరాం, సర్పంచ్ కుంటి జగన్, మాజీ ఎంపీటీసీలు చెక్కిళ్ళ నర్సమ్మ, బైరగోని సురేందర్, సీనియర్ నాయకులు కరుణాకర్, రాజ్ కుమార్, బుర్రా రాజు, ప్రజ్ఞాపురం శ్రీధర్, బూస అంజయ్య, బాల్ సింగ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరు

తరిగొప్పుల: మాయమాటలు చెప్పే కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు నమ్మేస్థితిలో లేరని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తప్పదని జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా భిక్షపెట్టిన ఇక్కడి ప్రజలు తనకు ఓటేసి గెలిపిస్తే పూర్తి స్థాయి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు చిలువేరు సంపత్, జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, నాయకులు వగలబోయిన యాదగిరి, ఎర్ర సిద్దులు, ఎడెల్లి శ్రావణ్ రెడ్డి, లూకా పాల్గొన్నారు.


బచ్చన్నపేట: పోచన్నపేటలో ఓటు అభ్యర్థిస్తున్న అరుణ


కొమురవెల్లి: కాంగ్రెస్‌లో చేరిన వారితో రాకేష్‌రెడ్డి

ఉపాధి కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

జనగామ: తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, సర్కారు కొలువులు రావాలంటే కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నుంచి సుమారు 100 మంది కాంగ్రెస్‌లో చేరగా, కండువాలు కప్పి ఆయన స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలు అన్ని వర్గాలకు వరంగా మారనున్నాయన్నారు. కాగా, జనగామ మండలం పెద్దపహాడ్ సర్పంచ్ గుండా శ్రీలత శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు మెంబర్ దండు సంపత్, ముదిరాజ్ సంఘం నాయకులు దండు కనుకయ్యతో పాటు 50 మంది కాంగ్రెస్‌లో చేరగా, ప్రశాంత్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొత్త కరుణాకర్ రెడ్డి, ధర్మ గోవర్ధన్ రెడ్డి, బాలరాజుగౌడ్, బడికె కృష్ణ స్వామి, కట్ట కృష్ణ, గనిపాక మహేందర్, కాముని శ్రీనివాస్ ఉన్నారు. 17వ వార్డులో టీపీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, వేముళ్ల సత్యనారాయణరెడ్డి, చారబుడ్ల రాందయాకర్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, చెంచరపు బుచ్చిరెడ్డి, మోటే శ్రీ నివాస్, జక్కుల అనిత వేణుమాధవ్, ఆండాలు, రంగు రవి, దోర్నాల వెంక టేశ్వర్లు, బోరెల్లి సిద్దులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.

అభివృద్ధి చేసే నాయకుడిని ఆదరించండి

బచ్చన్నపేట: జనగామ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని ఆయన సతీమణి కొమ్మూరి అరుణ కోరారు. శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలోని పోచన్నపేట, గంగాపూర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేతిగుర్తుకు ఓటు వేసి కొమ్మూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఉప సర్పంచ్ జూల కృష్ణ, మదన్, ఉపేందర్‌రెడ్డి, బాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప్‌రెడ్డితోనే అభివృద్ధి

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పార్టీ సీనియర్ నాయకుడు నల్లగోని బాలకిషన్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నాయకులతో కలిసి నిర్వహించారు. జంగిటి విద్యానాథ్, ఆరుగొండ పర్శరాములు, సంతోష్‌రెడ్డి, వేణువందన, బాలమణి, విజయలక్ష్మి, మహాత్మాచారి తదితరులు పాల్గొన్నారు.

'కొమ్మూరి'ని గెలిపించాలి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కొమ్మూరిని గెలిపిస్తే నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అయినాపూర్ సర్పంచ్ రమణారెడ్డి, కనుకరాజు, వంశీ, నవీన్, జంగని రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తపాస్‌పల్లి, అయినాపూర్ గ్రామాలకు చెందిన సీఐటీయూ, సీపీఎం నాయకులు సుమారు 30 మంది కొమ్మూరి రాకేష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, సనాది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఇంటికి పంపించాలి


కూనూర్ ప్రచారంలో బతుకమ్మతో ఇందిర


మాట్లాడుతున్న సింగపురం ఇందిర

● కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి ఇందిర

జఫర్‌గఢ్: ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపించాలని కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని రఘునాథ్‌పల్లి, కూనూర్, తీగారం, సూరారం గ్రామాల్లో ఇందిర ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఇందిరకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజలకు ఏమాత్రం మేలు జరగలేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నేరవేర్చలేక పోయారని మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డులు రేషన్‌కార్డులు, డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదన్నారు. ప్రజలను మోసం చేసిన కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కట్టా మనోజ్‌రెడ్డి, అన్నెబోయిన బిక్షపతి, మంచాల ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, ఎంపీటీసీ సభ్యురాలు శిరబోయిన సంధ్య, నాయకులు సిహెచ్ శ్రీనివాస్, కలకోట అనిల్‌కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లికి చెందిన బీఆర్‌ఎస్, కుల సంఘాల నాయకులు మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి ఆమె కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఇందిరను గెలిపించాలి

ధర్మసాగర్: మాదిగల రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి మాదిగలందరూ సింగపురం ఇందిరకు ఓటు వేసి గెలిపించాలని మండలంలోని దళిత నాయకులు కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్, బీజేపీలు అత్యధిక ఓటర్లు కలిగివున్న మాదిగ సామాజిక వర్గాన్ని కాదని ఎస్సీ ఉపకులాల వారికి టికెట్ కేటాయించిందని అన్నారు. మంద ఆరోగ్యం, జోగు మొగిలి, బొడ్డు లెనిన్, రవీందర్, కమలేష్ పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

బచ్చన్నపేట: సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలో పలు గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పనిచేస్తోందన్నారు. బూర్జువా పార్టీల నాయకుల మాయమాటలు నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో నర్సింహులు, రాములు, అశోక్, శ్రీనివాస్, కనుకయ్య, రాములు ఉన్నారు.


ప్రచారం చేస్తున్న నాయకులు